# మార్కు సువార్త

## రచయితను గూర్చి...

ఈ సువార్తికుని అసలు పేరు లాటిన్ భాషలో మార్కస్. యూదునిగా అతని పేరు యోహాను. దీనిని ఇంగ్లీషు భాషలో జాన్ అని జోహనాన్ అని అంటారు. ఈ పేరుకు దేవుని కృప అని అర్థము. అపొ.కా. 12:22, 25 వచనములలో ఇతడు మార్కు అను మారుపేరు గల యోహానుగా చెప్పబడి 13:5,13లలో యోహానుగా మాత్రమే చూపబడి యున్నాడు. అపొ.కా. 15:39లో మార్కుగా సంబోధించబడి తరువాత అన్ని స్థలములలోను అనగా కొలొస్స 4:10, ఫిలేమోను 1:24, రెండవ తిమోతి 4:11లలో అదే పేరుతో పిలువబడియుండుట మనము చూడవచ్చును. ఈ సువార్తికుడు యెరూషలేము పట్టణములో నివసించుచున్న ఒక గౌరవనీయురాలైన అన్యజాతికి చెందిన  హెల్లేనీయురాలైన మరియ అను ఆమె కుమారుడు. అతని తండ్రిని గూర్చియేమియు తెలియదు గాని, పౌలుకు అతి సన్నిహితుడైన బర్నబాకు దాయాదుడు. అపొస్తలుడైన పేతురుతో యితని తల్లియైన మరియకు మంచి పరిచయము కలిగియుండినట్లు, అపొ.కా.12:12లో పేతురు కారగారము నుండి తిరిగి వచ్చి అతి పరిచయస్థురాలైన ఆమె యింటికి వచ్చినట్లు వ్రాయబడెను. ఈ సువార్తికుడు పేతురుకు అతి సన్నిహితుడుగా నుండుట, పేతురు అతనిని కుమారుడుగా పిలుచుట బహుశా పేతురు ద్వారానే యితడు బాప్తిస్మము పొంది యుండుట, యివన్నియు దానికి ఆధారములు. ఈ మార్కును గూర్చి మొదటగా మనము అపొ.కా. 15:25 వచనములో బర్నబాతో కలిసి యెరూషలేము నుండి క్రీ.శ. 45వ సంవత్సరములో అంతియొకయకు తిరిగివచ్చినప్పుడు అపొస్తలులతో కలిసి వారి ప్రయాణములో వారికి పరిచారకుడుగానుండుట మనము చూడగలము. తరువాత వారితో కుప్ర వరకు వచ్చెను గాని ఎప్పుడైతే వారు తీవ్ర కష్టములను ఎదుర్కొనవలసి వచ్చెనో అప్పుడు ఏదోసాకుతో అతడు తిరిగి యెరూషలేములో నున్న తన తల్లి  యొద్దకు చేరెను. మరల రోమాలో క్రీ.శ. 61-63 సంవత్సరములలో పౌలు జైలులో నున్న సమయములో అతనికెంతో ఆదరణ చూపిన సహచరునిగా పౌలు అతనిని గూర్చి కొలొస్స 4:10, 11; ఫిలేమోను 1:24 లలోను చెప్పియున్నట్లు మనము చూడగలము. రెండవ తిమోతి 4:11లో తిమోతికి లేఖవ్రాయుచు పౌలు, మార్కు దైవ పరిచర్యలో తనకెంతో ఉపయోగకరముగా నుండినందున అతను తన దగ్గరకు వచ్చునప్పుడు మార్కును కూడా తనతో తీసుకొని రావలసినదిగా కోరెను. ఇంతకు మించి క్రొత్తనిబంధన గ్రంథములో మార్కును గూర్చి ఎట్టి సమాచారమును లేదు. తరువాత రోమాలో పౌలు దగ్గరకు పేతురు వెళ్లినపుడు వారి మరణమునకు ముందు వారిని కలసి యుండవచ్చును. వారి మరణానంతరము మార్కు ఐగుప్తుకు వెళ్ళి అలెగ్జాండ్రియాలో సంఘమును స్థాపించి అచట చంపబడినట్లుగా చరిత్ర చెప్పుచున్నది.



**Mark**

**1**

## సువార్తను గురించి...

ఈసువార్తకు కొన్ని ప్రత్యేకతలు కలవు. సువార్త ప్రతి పేజీలోను పేతురును గూర్చి ఉదహరించబడుట, పేతురు దూకుడుగా ఎంతో ప్రేరణతోను ఉత్సాహముతోను ముందుకు చొరబడుట విశేషములు. ఎంతో మృదువుగాను, వేగముగాను క్రీస్తు బోధలను కళ్లకు కట్టినట్లు వివరించిన సువార్త ఇది. స్పష్టమైన వివరణతో సువార్తనందించుట దీనిలోని మరియొక ప్రత్యేకత. పరిమాణములో చిన్నదైనను మిగిలిన సువార్తలలో లేని కొన్ని వృత్తాంతములు దీనిలో విపులముగా విశదీకరింపబడినవి.  ఈ సువార్తలో యేసుక్రీస్తు చేసిన ఘన కార్యములకు ఎక్కువ ప్రాముఖ్యత ఇయ్యబడినది. దృశ్య వర్ణణ చిత్రీకరణవిషయములలో యీ సువార్తికుడు చూపిన నైపుణ్యము గొప్పది. మాటలకన్న చేతలకు ప్రాధాన్యత నీయబడిన యీ సువార్తలో యేసుక్రీస్తు చేసిన ఒకే ప్రసంగముతో ఆయన చేసిన ఎన్నో మహత్కార్యములను గూర్చి విపులముగా, వివరముగా విశదీకరించుట జరిగినది. ఆలాగుననే ఆయన చెప్పిన ఉపమానములలో కేవలము నాలుగు ఉపమానములనే వ్రాసి, ఆయన చేసిన పదునెనిమిది మహాద్భుతములను గురించి విపులముగా వ్రాయుట మరియొక విశేషము. ఈ సువార్తను మార్కు రోమాలో రోమా పాఠకులనుద్దేశించి వ్రాసెను.దీనిలో మిగిలిన సువార్తికులవలె ధర్మశాస్త్ర నియమములకు ప్రాముఖ్యత నీయక రోమీయులకు యూదులాచారములను గూర్చియే వివరించుట జరిగినది. మార్కు తన సువార్తలో ఎక్కడా ధర్మశాస్త్ర నియమములను గూర్చి చెప్పలేదు గాని మత్తయి తన సువార్తలో ఎనిమిది సార్లు, లూకా తొమ్మిది సార్లు, యోహాను పదునైదు సార్లు ఉదహరించుట జరిగినది. తన సువార్తను రోమీయుల కొరకు వ్రాయుటచేత, రోమీయులకు వంశావళి కన్న, అధికారమే ముఖ్యమైనది గనుక యేసు జననమును, ఆయన బాల్యమును గూర్చి వ్రాయకుండా యేసుని గూర్చి, ఆయన తుఫానులను, అపవిత్రాత్మలను, నానావిధములైన రోగములను, మరణమును కూడా తన అద్భుతమైన శక్తితో జయించిన వానిగా వర్ణించెను. సువార్త ప్రారంభములో చెప్పబడినట్లుగానే యిది దేవుని కుమారుడైన యేసుక్రీస్తు తన మరణము ద్వారా ప్రజల కనుగ్రహించిన రక్షణను గూర్చిన గొప్ప సువార్త.

చాలామంది విద్వాంసులు యీ సువార్త అన్ని సువార్తలకన్న ముందుగా వ్రాయబడిన సువార్త అనియు, క్రీ.శ. 50-70 మధ్య కాలములో వ్రాయబడినట్లుగాను చెప్పుచున్నారు. ఈ సువార్తలో సుమారు 49 పాత నిబంధన దృష్టాంతములు / సూచనలు ఉదహరించ బడినవి. ఇది దేవుని కుమారుడైన యేసుక్రీస్తు తన మరణ పునరుత్థానముల ద్వారా ప్రజలకు అనుగ్రహించిన రక్షణను గూర్చి గొప్ప సువార్త. ఈ సువార్తలో 678 వచనములు 16 అధ్యాయములుగా విభజించబడినవి.

## మార్కు సువార్త - అనుక్రమణిక

| అధ్యా. వచ | పాఠ్య సారాంశము |
|---|---|
| 1:1-8 | బాప్తిస్మమిచ్చు యోహాను, అతని సందేశము |
| 1:9-11 | యేసుక్రీస్తు బాప్తిస్మము పొందుట - ఆకాశము తెరవబడుట |
| 1:12-13 | అరణ్యములో అపవాదిచేత నలువది దినములు శోధింపబడుట |
| 1:14-22 | యేసు సువార్త ప్రకటించుట - మొదటి శిష్యులను పిలచుట |
| 1:23-28 | సమాజమందిరములో అపవిత్రాత్మపట్టిన వానిని బాగుచేయుట |
| 1:29-34 | యేసుక్రీస్తు పేతురు అత్తను, మరి అనేకులను స్వస్థపరచుట |
| 1:35-39 | అరణ్య ప్రదేశమునకు వెళ్ళి ఏకాంతముగా ప్రార్థించుట. |
| 1:40-45 | యేసుక్రీస్తు కుష్ఠ రోగిని చెయ్యి చాపి ముట్టి స్వస్థపరచుట |
| 2:1-12 | యేసు కపెర్నహూములలో పక్షవాయువు గలవానిని బాగుచేయుట |
| 2:13-17 | మత్తయిని పిలుచుట, అతని యింట భోజనమునకు కూర్చుండుట |
| 2:18-22 | యేసుక్రీస్తు శిష్యులెందుకు ఉపవాసము చేయరు ? |
| 2:23-28 | వెన్నెలు త్రుంచి తిన సాగిన శిష్యులను యేసు సమర్థించుట |
| 3:1-5 | యేసు సమాజ మందిరము వద్ద ఊచచెయ్యి వానిని స్వస్థపరచుట |
| 3:7-12 | ప్రజలు యేసును అనుసరించుట - అనేకులు స్వస్థపరచబడుట |
| 3:13-19 | తనకు ఇష్టమైన పన్నెండు మంది అపొస్తలులను ఏర్పరచుకొనుట |
| 3:22-30 | సాతాను సహాయముతో యేసు దయ్యములను వెళ్ళగొట్టుచున్నాడన్న వదంతిని ఖండించుట |
| 3:31-35 | దైవ చిత్తము చొప్పున జరిగించువారే నా సహోదరులు |
| 4:1-12 | విత్తనములు విత్తు రైతును గూర్చిన ఉపమానము |
| 4:13-20 | విత్తనములు విత్తువాని ఉపమానమునకు యేసు అర్థము చెప్పుట |
| 4:21-29 | దీపము దీపస్తంభము మీద నుంచబడుటకే. |
| 4:30-32 | దేవుని రాజ్యము ఆవగింజను పోలియున్నది |
| 4:35-41 | యేసుగాలిని సముద్రమును గద్దించగా మిక్కిలి నిమ్మళమాయెను |
| 5:1-20 | గెరాసేనులదేశమున అపవిత్రాత్మ పట్టిన వానిని స్వస్థపరచుట |
| 5:35-43 | యాయీరు కుమార్తెను, 12 సం॥ రక్తస్రావ రోగముగల స్త్రీని స్వస్థపరచుట- |
| 6:1-5 | యేసుక్రీస్తు నజరేతులో నిరాకరించబడుట |
| 6:7-13 | పన్నెండుగురు అపొస్తలుల సేవ |
| 6:14-29 | బాప్తిస్మమిచ్చు యోహాను మరణము |
| 6:30-32 | అపొస్తలులు తిరిగి వచ్చుట |



**Mark**

2

| | |
|---|---|
| 6:33-42 | ఐదువేల మందికి ఆహారము పెట్టుట |
| 6:45-52 | యేసుక్రీస్తు నీళ్ళమీద నడుచుట |
| 6:53-56 | యేసుక్రీస్తు గెన్నేసరెతు దగ్గర స్వస్థపరచుట |
| 7:1-13 | పారంపర్యాచరణను గూర్చి యేసుక్రీస్తు ప్రత్యుత్తరమిచ్చుట |
| 7:14-23 | లోపల నుండి బయలువెళ్ళునవే మనుష్యుని అపవిత్రునిగా జేయును |
| 7:24-30 | ఫెనియక స్త్రీ యొక్క కుమార్తెను యేసుక్రీస్తు స్వస్థపరచుట |
| 7:31-37 | యేసుక్రీస్తు చెవుడు నత్తి గలవానిని బాగుచేయుట |
| 8:1-10 | యేసుక్రీస్తు నాలుగు వేలమందికి అద్భుతముగా ఆహారము పెట్టుట |
| 8:11-13 | పరిసయ్యులు ఆకాశము నుండి యొక సూచక క్రియ నడుగుట |
| 8:14-21 | శిష్యుల గ్రుడ్డితనమును గూర్చి యేసు మందలించుట |
| 8:22-26 | బేత్సయిదాలో నొక గ్రుడ్డివానిని స్వస్థపరచుట |
| 8:27-30 | పేతురు యేసును క్రీస్తుగా ఒప్పుకొనుట |
| 8:31-33 | యేసు తన మరణ పునరుత్థానమును గూర్చి తెలుపుట |
| 8:34-38 | తన్ను తాను ఉపేక్షించుకొనవలెనని యేసుక్రీస్తు హెచ్చరించుట |
| 9:1-13 | దేవుని రాజ్యము బలముతో వచ్చుట - క్రీస్తు రూపాంతరము |
| 9:14-29 | యేసుక్రీస్తు దయ్యము పట్టిన బాలుని స్వస్థపరచుట |
| 9:30-32 | యేసుక్రీస్తు తన మరణమును గూర్చి మరల చెప్పుట |
| 9:33-37 | వినయమును గూర్చిన బోధ |
| 9:38-40 | ఇతరులను ఆటంకపరచుటకును గూర్చిన మెళకువ |
| 9:41-50 | పాపమునకు కారకుడగుట |
| 10:1-12 | పరిత్యాగమును (విడాకులను) గూర్చిన ప్రశ్న |
| 10:13-16 | యేసుక్రీస్తు చిన్నపిల్లలను ఆశీర్వదించుట |
| 10:17-22 | ధనవంతుడు నిత్యజీవమును కోరుట |
| 10:23-31 | ఆస్తి గలవారు దేవుని రాజ్యములో ప్రవేశించుట దుర్లభము |
| 10:32-34 | యేసుక్రీస్తు తన మరణమును గూర్చి మూడవసారి చెప్పుట |
| 10:35-40 | యాకోబు మరియు యోహానుల నివేదన |
| 10:41-45 | నిజమైన గొప్పతనము |
| 10:46-52 | యేసుక్రీస్తు బర్తిమయికి చూపునిచ్చుట |
| 11:1-11 | యేసుక్రీస్తు జయోత్సవములతో యెరూషలేము ప్రవేశించుట |

| | |
|---|---|
| 11:12-14 | పండ్లు ఫలించని అంజూరపు చెట్టు |
| 11:15-19 | యేసుక్రీస్తు దేవాలయమును శుభ్రము చేయుట |
| 11:20-26 | విశ్వాసము యొక్క శక్తి |
| 11:27-33 | యేసుక్రీస్తు అధికారమును గూర్చి విమర్శకులు ప్రశ్నించుట |
| 12:1-12 | ద్రాక్ష తోటను గూర్చిన ఉపమానము |
| 12:13-17 | కైసరుకు పన్నిచ్చుట గూర్చి ప్రశ్నించుట |
| 12:18-27 | పునరుత్థానమును గూర్చిన ప్రశ్న |
| 12:28-34 | ప్రధానమై ఆజ్ఞను గూర్చిన ప్రశ్న |
| 12:35-37 | యేసుక్రీస్తు దేవుని కుమారుడు |
| 12:38-40 | నిలువుటంగీలు ధరించు శాస్త్రులను గూర్చి జాగ్రత్త పడుడి |
| 12:41-44 | విధవరాలి కానుక |
| 13:1-4 | దేవాలయ నాశనము గూర్చి యేసుక్రీస్తు ముందుగా చెప్పుట |
| 13:5-13 | ఎవడును మిమ్మును మోస పుచ్చకుండ చూచుకొనుడి. |
| 13:14-23 | లోకాంతమును గూర్చి యేసుక్రీస్తు ముందుగా చెప్పుట |
| 13:24-27 | మనుష్యకుమారుడు మహా ప్రభావముతోను మహిమతోను వచ్చుట |
| 13:28-37 | మెలకువగా నుండుట - ఎక్కువ ఆవశ్యకత |
| 14:1-11 | బేతనియలో యేసుక్రీస్తుకు తైలాభిషేకము |
| 14:12-21 | యూదా ద్రోహము, పస్కాను సిద్ధపరచుట. |
| 14:22-31 | పస్కాను భుజించుట - ప్రభువుతో చివరి రాత్రి భోజనము |
| 14:32-42 | యేసు గెత్సేమనేలో ప్రార్థించుచు యేసు దుఃఖపడుట |
| 14:43-52 | యేసుక్రీస్తును పట్టుకొనుట |
| 14:53-65 | ప్రధాన యాజకుని యెదుట యేసుక్రీస్తు తీర్పునొందుట, అబద్ధసాక్ష్యంను వెదకుట. |
| 14:66-72 | పేతురు మూడు సార్లు క్రీస్తునెరుగనని బొంకుట |
| 15:1-14 | యేసుక్రీస్తు రోమా గవర్నరైన పిలాతు యెదుట నిలచుట |
| 15:15-21 | సైనికులు యేసుక్రీస్తును పరిహసించుట |
| 15:22-32 | యేసుక్రీస్తు సిలువ వేయబడుట |
| 15:33-41 | యేసుక్రీస్తు మరణము |
| 15:42-47 | యేసుక్రీస్తు శరీరము సమాధిలో పెట్టబడుట |
| 16:1-8 | యేసుక్రీస్తు పునరుత్థానము |
| 16:9-13 | మగ్దలేనే మరియకు మొదట కనబడుట. |
| 16:14-18 | మీరు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి |
| 16:19-20 | యేసుక్రీస్తు పరలోకారోహణము |






## The Gospel According to Mark

# మార్కు సువార్త

*Mark was the son of Mary, a pious woman of Jerusalem, at whose house the apostles and first Christians assembled Mark was a sister's son to Barnabas, colossians 4:10 ; and #Ac 12:12 shows that he. From Peter's styling him his son, 1 peter 5:13 , the evangelist is supposed to have been converted by that apostle. Thus Mark was closely united with the followers of our Lord, if not himself one of the number. Mark wrote at Rome; some suppose that Peter dictated to him, though the general testimony is, that the apostle having preached at Rome, Mark, who was the apostle's companion, and had a clear understanding of what Peter delivered, was desired to commit the particulars to writing. And we may remark, that the great humility of Peter is very plain where any thing is said about himself. Scarcely an action or a work of Christ is mentioned, at which this apostle was not present, and the minuteness shows that the facts were related by an eye-witness. This Gospel records more of the miracles than of the discourses of our Lord, and though in many things it relates the same things as the Gospel according to St. Matthew, we may reap advantages from reviewing the same events, placed by each of the evangelists in that point of view which most affected his own mind.*

## MARK 1

*The office of John the Baptist. (1-8) 1* The beginning of the gospel
of Jesus Christ, the Son of God; *2* As it is written in the prophets,
Behold, I send my messenger before thy face, which shall prepare thy
way before thee. *3* The voice of one crying in the wilderness, Prepare
ye the way of the Lord, make his paths straight. *4* John did baptize in
the wilderness, and preach the baptism of repentance for the remission
of sins. *5* And there went out unto him all the land of Judaea, and
they of Jerusalem, and were all baptized of him in the river of Jordan,
confessing their sins. *6* And John was clothed with camel's hair, and
with a girdle of a skin about his loins; and he did eat locusts and wild
honey; *7* And preached, saying, There cometh one mightier than I
after me, the latchet of whose shoes I am not worthy to stoop down
and unloose. *8* I indeed have baptized you with water: but he shall
baptize you with the Holyghost.

# మార్కు సువార్త

## 1వ అధ్యాయము

### బాప్తిస్మమిచ్చు యోహాను, అతని సందేశము.

*(మత్తయి 3:1-12; లూకా 3:1-9, 15-17; యోహాను 1:19-28)*

దేవుని కుమారుడైన యేసుక్రీస్తు సువార్త ప్రారంభము. 2 “ఇదిగో నీకు ముందుగా
మార్గము సిద్ధపరచుటకై నా దూతను పంపుచున్నాను.” (మలాకీ 3:1) 3 “ఆలకించుడి.
అడవిలో నొకడు ప్రకటించుచున్నాడు. ఎట్లనగా అరణ్యములో యెహోవాకు మార్గము
సిద్ధపరచుడి. ఎడారిలో మా దేవుని రాజమార్గము సరాళము చేయుడి” (యెషయా 40:3)
4 అని ప్రవక్తలచే వ్రాయబడినట్లు, బాప్తిస్మమిచ్చు యోహాను అరణ్యములో నుండి పాప
క్షమాపణ నిమిత్తము మారుమనస్సు విషయమైన బాప్తిస్మము ప్రకటించుచు వచ్చెను.
5 అంతట యూదయ దేశస్థులందరును, యెరూషలేము ప్రజలందరు బయలుదేరి, ఆయన
యొద్దకు వచ్చి తమ పాపములను ఒప్పుకొనుచు యొర్దాను నదిలో అతనిచేత బాప్తిస్మము
పొందుచుండిరి. 6 ఈ యోహాను ఒంటె రోమములతో చేసిన వస్త్రములు ధరించి, నడుముకు
తోలు దట్టి కట్టుకొని, అడవి తేనెను మిడుతలను ఆహారముగా తీసుకొనుచు జీవించెడివాడు.
7 అతడు “నాకంటె శక్తిమంతుడొకడు నావెనుక వచ్చుచున్నాడు. నేను వంగి ఆయన చెప్పుల
వారును విప్పుటకైనను పాత్రుడను కాను. 8 నేను నీళ్ళతో (నీళ్ళలో) మీకు బాప్తిస్మమిచ్చు
చున్నాను గాని ఆయన పరిశుద్ధాత్మలో (పరిశుద్ధాత్మతో) మీకు బాప్తిస్మమిచ్చున”ని
ప్రకటించుచుండెను.

*Isaiah and Malachi each spake concerning the beginning of the gospel of Jesus Christ, in the ministry of John. From these prophets we may observe, that Christ, in his gospel, comes among us, bringing with him a treasure of grace, and a sceptre of government. When God sent his Son into the world, he took care, and when he sends him into the heart, he takes care, to prepare his way before him. John thinks himself unworthy of the meanest office about Christ. The most eminent saints have always been the most humble. They feel their need of Christ's atoning blood and sanctifying Spirit, more than others.*

*The baptism and temptation of Christ. (9-13) 9* And it came to pass
in those days, that Jesus came from Nazareth of Galilee, and was
baptized of John in Jordan. *10* And straightway coming up out of the
water, he saw the heavens opened, and the Spirit like a dove
descending upon him: *11* And there came a voice from heaven, saying,
Thou art my beloved Son, in whom I am well pleased. *12* And
immediately the Spirit driveth him into the wilderness. *13* And he
was there in the wilderness forty days, tempted of Satan; and was
with the wild beasts; and the angels ministered unto him.



**Mark**

*4*



### యేసు బాప్తిస్మము పొందుట - ఆకాశము తెరువబడుట

*(మత్తయి 3:13-17; లూకా 3:21-22)*

9 ఆ దినములలో యేసు గలిలయలోని నజరేతు నుండి వచ్చి యొర్దానులో
యోహాను చేత బాప్తిస్మము పొందెను. 10 ఆయన నీళ్ళలో నుండి బయటకు వచ్చుచుండగా,
ఆకాశము చీల్చబడి పరిశుద్ధాత్మ పావురము వలె ఆయన మీదికి దిగి వచ్చుట కనబడెను.
11 అప్పుడు ఆకాశము నుండి ఒక స్వరము- “నీవు నా ప్రియ కుమారుడవు, నీయందు
నేనానందించు చున్నాను” అని వినవచ్చెను. 12 అప్పుడాయన పరిశుద్ధాత్మ ప్రేరణతో
అరణ్యములోనికి పోయెను.

### అపవాదిచేత శోధింపబడుట.

13 అరణ్యములో ఆయన అపవాదిచేత శోధింపబడుచు నలువది దినములు అరణ్య
మృగములతో కూడా నుండెను, మరియు దేవదూతలాయనకు పరిచర్య చేయుచుండిరి.

*Christ's baptism was his first public appearance, after he had long lived unknown. He took upon himself the likeness of sinful flesh; and thus, for our sakes, he sanctified himself, that we also might be sanctified, and be baptized with him, john 17:19 . See how honourably God owned him, when he submitted to John's baptism. He saw the Spirit descending upon him like a dove. We may see heaven opened to us, when we perceive the Spirit descending and working upon us. God's good work in us, is sure evidence of his good will towards us, and preparations for us. As to Christ's temptation, Mark notices his being in the wilderness and that he was with the wild beasts. It was an instance of his Father's care of him, which encouraged him the more that his Father would provide for him.*

*Christ preaches and calls disciples. (14-22) 14* Now after that
John was put in prison, Jesus came into Galilee, preaching the gospel
of the kingdom of God, *15* And saying, The time is fulfilled, and the
kingdom of God is at hand: repent ye, and believe the gospel. *16* Now
as he walked by the sea of Galilee, he saw Simon and Andrew his
brother casting a net into the sea: for they were fishers. *17* And Jesus
said unto them, Come ye after me, and I will make you to become
fishers of men. *18* And straightway they forsook their nets, and
followed him. *19* And when he had gone a little further thence, he
saw James the son of Zebedee, and John his brother, who also were
in the ship mending their nets. *20* And straightway he called them:
and they left their father Zebedee in the ship with the hired servants,
and went after him. *21* And they went into Capernaum; and straightway
on the sabbath day he entered into the synagogue, and taught. *22* And
they were astonished at his doctrine: for he taught them as one that
had authority, and not as the scribes.

### యేసు శిష్యులను పిలుచుట

*(మత్తయి 4:12-22; లూకా 4:14-15, 5:1-11)*

14 యోహాను చెరసాలలో వేయబడిన తరువాత యేసు గలిలయకు వెళ్ళి సువార్త

ప్రకటించ మొదలు పెట్టెను. 15 “కాలము సంపూర్ణమైయున్నది దేవుని రాజ్యము సమీపించి
యున్నది. మారుమనస్సు పొంది సువార్తను నమ్ముడి” అని ప్రకటించ సాగెను. 16 ఆయన
గలిలయ సముద్రపుటొడ్డునుండి నడచి ఎళ్లుచుండగా వలవేసి చేపలు పట్టుచున్న సీమోనును
అతని సహోదరుడు ఆంద్రెయ కనబడిరి. వారు జాలరులు యేసు వారిని పిలిచి 17 “నా
వెంట రండి, నేను మిమ్మును మనుష్యులను పట్టు జాలరులుగా చేసెదను” అని చెప్పగా,
18 వెంటనే వారు తమ వలలను విడిచి ఆయనను వెంబడించిరి. 19 ఆయన మరి కొంత
దూరము వెళ్ళగా జెబెదయి కుమారుడగు యాకోబును అతని సహోదరుడగు యోహానును
తమ దోనెలో కూర్చుని వలలను సరిచేసుకొనుచుండగా ఆయనకు కనబడిరి. 20 ఆయన
వారిని పిలువగా వారు తమ తండ్రియైన జెబెదయిని దోనెలో జీతగాండ్ర దగ్గర విడిచి
ఆయనను వెంబడించిరి. 21 వారంతా కపెర్నహూము పట్టణానికి వెళ్ళినప్పుడు యేసు
విశ్రాంతి దినమున సమాజమందిరమునకు పోయి బోధింపసాగెను. 22 ఈయన శాస్త్రులవలె
కాక అధికారముగల వానివలె బోధించగా వారంతా ఆశ్చర్యపడిరి.

*Jesus began to preach in Galilee, after that John was put in prison. If some be laid aside, others shall be raised up, to carry on the same work. Observe the great truths Christ preached. By repentance we give glory to our Creator whom we have offended; by faith we give glory to our Redeemer who came to save us from our sins. Christ has joined these two together, and let no man think to put them asunder. Christ puts honour upon those who, though mean in this world, are diligent in their business and kind to one another. Industry and unity are good and pleasant, and the Lord Jesus commands a blessing on them. Those whom Christ calls, must leave all to follow him; and by his grace he makes them willing to do so. There is much in the doctrine of Christ that is astonishing; and more we hear it, the more cause we see to admire it.*

*He casts out an unclean spirit. (23-28) 23* And there was in their
synagogue a man with an unclean spirit; and he cried out, *24* Saying,
Let us alone; what have we to do with thee, thou Jesus of Nazareth?
art thou come to destroy us? I know thee who thou art, the Holy One
of God. *25* And Jesus rebuked him, saying, Hold thy peace, and come
out of him. *26* And when the unclean spirit had torn him, and cried
with a loud voice, he came out of him. *27* And they were all amazed,
insomuch that they questioned among themselves, saying, What thing
is this? what new doctrine is this? for with authority commandeth he
even the unclean spirits, and they do obey him. *28* And immediately
his fame spread abroad throughout all the region round about Galilee.

### యేసు అపవిత్రాత్మ పట్టిన వానిని బాగుచేయుట

*(లూకా 4:31-37)*

23 ఆ సమయమున అపవిత్రాత్మ పట్టిన మనుష్యుడొకడు ఆ సమాజ మందిరములో
నుండెను. 24 వాడు- నజరేయుడవగు యేసూ, మాతో నీకేమి? మమ్ము నశింపజేయ
వచ్చితివా? నీవెవరవో నాకు తెలియును. నీవు దేవుని పరిశుద్ధుడవని కేకలు వేసెను. 25
అందుకు యేసు వానితో- “ఊరకుండుము. 26 వానిని విడిచిపొమ్ము” అని గట్టిగా గద్దింపగా



**Mark**

**5**



ఆ అపవిత్రాత్మ వానిని విలవిలలాడించి పెద్ద కేక వేసి వానిని విడిచి పోయెను. 27 అందుకు
అక్కడున్నవారు విస్మయమొంది ఆయన బోధ క్రొత్తగా ఉన్నదనియు, ఆయన అధికారముతో
అపవిత్రాత్మలను ఆజ్ఞాపింపగా అవి ఆయనకు లోబడుచున్నవని ఒకనితో నొకడు చెప్పుకొనిరి.
28 వెంటనే ఆయనను గూర్చిన సమాచారము త్వరలో గలిలయ ప్రాంతమంతటా
వ్యాపించెను.

*The devil is an unclean spirit, because he has lost all the purity of his nature, because he acts in direct opposition to the Holy Spirit of God, and by his suggestions defiles the spirits of men. There are many in our assemblies who quietly attend under merely formal teachers; but if the Lord come with faithful ministers and holy doctrine, and by his convincing Spirit, they are ready to say, like this man, What have we to do with thee, Jesus of Nazareth! No disorder could enable a man to know Jesus to be the Holy One of God. He desires to have nothing to do with Jesus, for he despairs of being saved by him, and dreads being destroyed by him. See whose language those speak, that say to the Almighty, Depart from us. This unclean spirit hated and dreaded Christ, because he knew him to be a Holy One; for the carnal mind is enmity against God, especially against his holiness. When Christ by his grace delivers souls out of the hands of Satan, it is not without tumult in the soul; for that spiteful enemy will disquiet those whom he cannot destroy. This put all who saw it upon considering, What is this new doctrine*

*He heals many diseased. (29-39) 29* And forthwith, when they
were come out of the synagogue, they entered into the house of Simon
and Andrew, with James and John. *30* But Simon's wife's mother lay
sick of a fever, and anon they tell him of her. *31* And he came and
took her by the hand, and lifted her up; and immediately the fever left
her, and she ministered unto them. *32* And at even, when the sun
did set, they brought unto him all that were diseased, and them that
were possessed with devils. *33* And all the city was gathered together
at the door. *34* And he healed many that were sick of divers diseases,
and cast out many devils; and suffered not the devils to speak, because
they knew him. *35* And in the morning, rising up a great while before
day, he went out, and departed into a solitary place, and there prayed.
*36* And Simon and they that were with him followed after him. *37* And
when they had found him, they said unto him, All men seek for thee.
*38* And he said unto them, Let us go into the next towns, that I may
preach there also: for therefore came I forth. *39* And he preached in
their synagogues throughout all Galilee, and cast out devils.

### పేతురు అత్తను, మరియు అనేకులను స్వస్థపరచుట

*(మత్తయి 8:14-17; లూకా 4:38-41).*

29 వారు సమాజమందిరములో నుండి వెళ్ళి యాకోబుతోను, యోహానుతోను
సీమోను, ఆంద్రెయ అనువారి ఇంట ప్రవేశించిరి. 30 సీమోను అత్త జ్వరముతో పడియుండగా
వెంటనే వారామెను గూర్చి ఆయనతో చెప్పినప్పుడు, 31 ఆయన ఆమె దగ్గరకు వచ్చి
చేయిపట్టి ఆమెను లేవనెత్తెను. అంతట జ్వరము ఆమెను వదలెను గనుక ఆమె లేచి వారికి
ఉపచారము చేయసాగెను. 32 సాయంకాలమున ప్రొద్దు గ్రుంకినప్పుడు జనులు సర్వ
రోగములతో బాధపడుచున్నవారిని దయ్యములు పట్టిన వారిని ఆయన యొద్దకు తీసుకొని

వచ్చిరి. 33 అచ్చట జనమంతయు ఆ ఇంటిముందు గుమిగూడి యుండగా, ఆయన
34 నానా విధములైన రోగముల చేత బాధపడుచున్న రోగులను అనేకులను స్వస్థపరచి
అనేకమైన దయ్యములను వెళ్ళగొట్టెను. ఆ దయ్యములకు తానెవ్వరో తెలుసు గనుక ఆయన
వాటిని మాట్లాడనియ్యలేదు.

## యేసు ఏకాంతముగా ప్రార్థించుట

*(లూకా 4:42-44)*

35 తెల్లవారు జామున ఇంకా చాలా చీకటిగా యున్నప్పుడు యేసు లేచి అరణ్య
ప్రదేశమునకు వెళ్ళి అక్కడ ఏకాంతముగా ప్రార్థించుచుండెను. 36 సీమోనును అతనితో
ఉన్నవారును ఆయనను వెదకుచూ వెళ్ళి, 37 ఆయనను చూచి అందరూ నీ కొరకు
వెదకుచున్నారని చెప్పగా, 38 ఆయన వారితో– "చుట్టు ప్రక్కలనున్న గ్రామములకు వెళ్ళి
ప్రకటించుదము, నేను దానికొరకే గదా ఇక్కడికి వచ్చియున్నాను" అని వారితో చెప్పెను.
39 ఆయన గలిలయయందంతట వారి సమాజ మందిరములలో ప్రకటించుచు
దయ్యములను వెళ్ళగొట్టుచునుండెను.

*Wherever Christ comes, he comes to do good. He cures, that we may minister to him, and to others who are his, and for his sake. Those kept from public ordinances by sickness or other real hinderances, may expect the Saviour's gracious presence; he will soothe their sorrows, and abate their pains. Observe how numerous the patients were. When others speed well with Christ, it should quicken us in seeking after him. Christ departed into a solitary place. Though he was in no danger of distraction, or of temptation to vain-glory, yet he retired. Those who have the most business in public, and of the best kind, must yet sometimes be alone with God.*

*He heals a leper. (40-45) 40* And there came a leper to him,
beseeching him, and kneeling down to him, and saying unto him, If
thou wilt, thou canst make me clean. *41* And Jesus, moved with
compassion, put forth his hand, and touched him, and saith unto
him, I will; be thou clean. *42* And as soon as he had spoken,
immediately the leprosy departed from him, and he was cleansed.
*43* And he straitly charged him, and forthwith sent him away; *44* And
saith unto him, See thou say nothing to any man: but go thy way,
shew thyself to the priest, and offer for thy cleansing those things
which Moses commanded, for a testimony unto them. *45* But he went
out, and began to publish it much, and to blaze abroad the matter,
insomuch that Jesus could no more openly enter into the city, but
was without in desert places: and they came to him from every quarter.

## కుష్ఠరోగిని స్వస్థపరచుట

*(మత్తయి 8:1-4, లూకా 5:12-16).*

40 ఒక కుష్ఠరోగి ఆయన యొద్దకు వచ్చి ఆయన ఎదుట మోకాళ్ళూని, నీకిష్టమైతే
నన్ను శుద్ధునిగా చేయగలవని ఆయనతో చెప్పి, వేడుకొనగా 41 ఆయన కనికరపడి,
చెయ్యి చాపి వానిని ముట్టి–"నా కిష్టమే, నీవు శుద్ధుడవు కమ్ము" అని వానితో చెప్పెను.







42 వెంటనే కుష్ఠ రోగమతనిని విడువగా వాడు శుద్ధుడాయెను. 43 అప్పుడాయన వానితో
ఆ విషయమెవరికి చెప్పవద్దనియు 44 నీవు పోయి, శుద్ధుడైననందువలన సాక్ష్యార్థమై తన
దేహమును యాజకునకు కనపరచుకొనవలసినదిగాను మోషే నియమించిన కానుకలను
సమర్పించవలసినది గాను అతనిని ఖండితంగా ఆజ్ఞాపించి పంపివేసెను. 45 అయితే
వాడు వెళ్ళి దానిని గూర్చి విస్తారముగా ప్రచురము చేయనారంభించగా, ఆయన యిక
పట్టణములో బహిరంగముగా ప్రవేశింపలేక ఊరుబయట అరణ్య ప్రదేశములో నుండెను.
అన్ని ప్రాంతములనుండి ప్రజలు ఆయన దగ్గరకు వచ్చుచుండిరి.

*We have here Christ's cleansing of a leper. It teaches us to apply to the Saviour with great humility, and with full submission to his will, saying, "Lord, if thou wilt," without any doubt of Christ's readiness to help the distressed. See also what to expect from Christ; that according to our faith it shall be to us. The poor leper said, If thou wilt. Christ readily wills favours to those who readily refer themselves to his will. Christ would have nothing done that looked like seeking praise of the people. But no reasons now exist why we should hesitate to spread the praises of Christ.*

# MARK 2

*Christ heals one sick of the palsy. (1-12) 1* And again he entered
into Capernaum after some days; and it was noised that he was in
the house. *2* And straightway many were gathered together, insomuch
that there was no room to receive them, no, not so much as about
the door: and he preached the word unto them. *3* And they come unto
him, bringing one sick of the palsy, which was borne of four. *4* And
when they could not come nigh unto him for the press, they uncovered
the roof where he was: and when they had broken it up, they let down
the bed wherein the sick of the palsy lay. *5* When Jesus saw their
faith, he said unto the sick of the palsy, Son, thy sins be forgiven
thee. *6* But there were certain of the scribes sitting there, and
reasoning in their hearts, *7* Why doth this man thus speak
blasphemies? who can forgive sins but God only? *8* And immediately
when Jesus perceived in his spirit that they so reasoned within
themselves, he said unto them, Why reason ye these things in your
hearts? *9* Whether is it easier to say to the sick of the palsy, Thy sins
be forgiven thee; or to say, Arise, and take up thy bed, and walk?
*10* But that ye may know that the Son of man hath power on earth to
forgive sins, (he saith to the sick of the palsy,) *11* I say unto thee,
Arise, and take up thy bed, and go thy way into thine house. *12* And
immediately he arose, took up the bed, and went forth before them
all; insomuch that they were all amazed, and glorified God, saying,
We never saw it on this fashion.

# 2వ అధ్యాయము

## యేసు పక్షవాయువు గలవానిని బాగుచేయుట

ఆయన కొన్ని దినములైన తరువాత మరల కపెర్నహూముకు వచ్చెను. 2 ఆయన
ఇంట ఉన్నాడని తెలిసి అనేకులు కూడి రాగా అక్కడ చాలినంత స్థలము లేకపోయెను.

ఆయన వారికి వాక్యము బోధించుచుండగా, 3 ఒక పక్షవాయువు గల మనుష్యుని నలుగురు
మోసుకుని ఆయన యొద్దకు తీసుకొనివచ్చిరి. 4 చాలామంది కూడియున్నందున వారాయన
యొద్దకు చేరలేక ఆయన ఉన్న చోట పైకప్పులో సందుచేసి పక్షవాయువు గలవాని ఆ
సందులో గుండా పరుపుతోనే క్రిందికి దింపిరి. 5 యేసు వారి విశ్వాసము చూసి –
“కుమారుడా, నీ పాపములు క్షమింపబడినవి” అని పక్షవాయువు గలవానితో చెప్పెను.
6 శాస్త్రులలో కొందరు అక్కడ కూర్చుని, ఇతడీలాగు ఎట్లు చెప్పుచున్నాడు. 7 ఇది దేవదూషణ
కదా, దేవుడొక్కడే తప్ప పాపములు క్షమించగలవాడెవడని తమ హృదయములో
ఆలోచించుకొనుచుండిరి. 8 వారీలాగు ఆలోచించుకొనుట యేసు తన ఆత్మలో తెలిసికొని
వారితో “ మీ హృదయములలో మీరెందుకీలాగు ఆలోచించుకొను చున్నారు? 9 ఈ
పక్షవాయువుగల వానితో నీ పాపములు క్షమించబడియున్నవని చెప్పుట సులభమా? నీవు
లేచి నీ పరుపెత్తుకొని నడువుమని చెప్పుట సులభమా? 10 అయితే పాపములు క్షమించుటకు
భూమి మీద మనుష్య కుమారునికి అధికారము కలదని మీరు తెలిసికొనవలెను” అని
వారితో చెప్పి, 11 పక్షవాయువు గల వానిని చూచి– “నీవు లేచి నీ పరుపెత్తుకొని ఇంటికి
పొమ్మని నీతో చెప్పుచున్నాను” అనెను. 12 వెంటనే అతడు లేచి పరుపెత్తుకొని వారందరి
యెదుట నడచుచు పోవగా వారందరు విభ్రాంతినొంది మనము ఇటువంటి కార్యములు
ఎన్నడును చూలేదని చెప్పుకొనుచు దేవుని మహిమపరచిరి.

*True faith and strong faith may work in various ways; but it shall be accepted and approved by Jesus Christ. Sin is the cause of all our pains and sicknesses. The way to remove the effect, is to take away the cause. Pardon of sin strikes at the root of all diseases. Christ proved his power to forgive sin, by showing his power to cure the man sick of the palsy. And his curing diseases was a figure of his pardoning sin, for sin is the disease of the soul; when it is pardoned, it is healed. When we see what Christ does in healing souls, we must own that we never saw the like. Most men think themselves whole; they feel no need of a physician, therefore despise or neglect Christ and his gospel. But the convinced, humbled sinner, who despairs of all help, excepting from the Saviour, will show his faith by applying to him without delay.*

*Levi's call, and the entertainment given to Jesus. (13-17) 13* And he
went forth again by the sea side; and all the multitude resorted unto
him, and he taught them. *14* And as he passed by, he saw Levi the
son of Alphaeus sitting at the receipt of custom, and said unto him,
Follow me. And he arose and followed him. *15* And it came to pass,
that, as Jesus sat at meat in his house, many publicans and sinners
sat also together with Jesus and his disciples: for there were many,
and they followed him. *16* And when the scribes and Pharisees saw
him eat with publicans and sinners, they said unto his disciples,
How is it that he eateth and drinketh with publicans and sinners?
*17* When Jesus heard it, he saith unto them, They that are whole
have no need of the physician, but they that are sick: I came not to
call the righteous, but sinners to repentance.



**Mark**

**7**



## మత్తయిని పిలుచుట

*(మత్తయి 9:9–13; లూకా 5:27–32)*

13 ఆయన సముద్ర తీరమున మరల నడచి వెళ్ళుచుండగా జనులందరు ఆయన
దగ్గరకు వచ్చినప్పుడు ఆయన వారికి బోధించెను. 14 ఆయన ఆ మార్గమున వెళ్ళుచు,
సుంకపు మెట్టు నొద్ద కూర్చునియున్న అల్ఫయి కుమారుడైన లేవిని చూచి నీవు నన్ను
వెంబడింపుమనగా అతడు లేచి ఆయనను వెంబడించెను. 15 అతని ఇంట ఆయన
భోజనమునకు కూర్చుండియుండగా సుంకరులును పాపులును అనేకులు యేసుతోను ఆయన
శిష్యులతోను కూర్చుండియుండిరి. వారిలో చాలామంది ఆయనను వెంబడించువారు.
16 పరిసయ్యులలో నున్న శాస్త్రులు ఆయన సుంకరు లతోను, పాపులతోను కలసి
భుజించుచున్నాడేమని ఆయన శిష్యులతో అడుగగా, 17 యేసు ఆ మాటలు విని– “రోగులకే
గాని ఆరోగ్యముగలవారికి వైద్యుడక్కరలేదు; నేను పాపులనే పిలువ వచ్చితిని గాని
నీతిమంతులను పిలువరాలేదు” అని వారితో చెప్పెను.

*Matthew was not a good character, or else, being a Jew, he would never have been a publican, that is, a tax-gatherer for the Romans. However, Christ called this publican to follow him. With God, through Christ, there is mercy to pardon the greatest sins, and grace to change the greatest sinners, and make them holy. A faithful, fair-dealing publican was rare. And because the Jews had a particular hatred to an office which proved that they were subject to the Romans, they gave these tax-gatherers an ill name. But such as these our blessed Lord did not hesitate to converse with, when he appeared in the likeness of sinful flesh. And it is no new thing for that which is both well done and well designed, to be slandered, and turned to the reproach of the wisest and best of men. Christ would not withdraw, though the Pharisees were offended.*

*Why Christ's disciples did not fast. (18-22) 18* And the disciples
of John and of the Pharisees used to fast: and they come and say
unto him, Why do the disciples of John and of the Pharisees fast, but
thy disciples fast not? *19* And Jesus said unto them, Can the children
of the bridechamber fast, while the bridegroom is with them? as long
as they have the bridegroom with them, they cannot fast. *20* But the
days will come, when the bridegroom shall be taken away from them,
and then shall they fast in those days. *21* No man also seweth a
piece of new cloth n an old garment: else the new piece that filled it
up taketh away from the old, and the rent is made worse. *22* And no
man putteth new wine into old bottles: else the new wine doth burst
the bottles, and the wine is spilled, and the bottles will be marred:
but new wine must be put into new bottles

## ఉపవాసములను గూర్చి ప్రశ్న

*(మత్తయి 9:14–17, లూకా 6:1–5)*

18 ఆ రోజులలో యోహాను శిష్యులును, పరిసయ్యులును ఉపవాసము
చేయుచుండెడి వారు. వారిలో కొందరాయన దగ్గరకు వచ్చి– యోహాను శిష్యులును,

పరిసయ్యుల శిష్యులును ఉపవాసము చేసెదరు గాని నీ శిష్యులు ఉపవాసము ఎందుకు చేయరని అడుగగా, 19 యేసు– “పెండ్లి కుమారుడు తమతో కూడ వున్న కాలమున పెండ్లి యింటివారు ఉపవాసము చేయదగునా? పెండ్లి కుమారుడు తమతో ఉన్నంత కాలము ఉపవాసము చేయదగదు, గాని 20 పెండ్లి కుమారుడు వారి యొద్దనుండి కొనిపోబడు దినములు వచ్చును ఆ దినములలోనే వారు ఉపవాసము చేసెదరు. 21 ఎవడును పాత బట్టకు క్రొత్త గుడ్డ మాసిక వేయడు. వేసిన యెడల ఆ క్రొత్త మాసిక పాత బట్టను వెలితిపరచును. చినుగు మరి ఎక్కువగును. 22 ఎవడును పాత తిత్తులలో క్రొత్త ద్రాక్షారసము పోయడు. పోసిన యెడల ద్రాక్షారసము ఆ తిత్తులను పిగుల్చును. రసమును, తిత్తులను చెడిపోవును. అందుకే క్రొత్త ద్రాక్షారసము క్రొత్త తిత్తులలోనే పోయవలెను” అని చెప్పెను.

*Strict professors are apt to blame all that do not fully come up to their own views. Christ did not escape slanders; we should be willing to bear them, as well as careful not to deserve them; but should attend to every part of our duty in its proper order and season.*

*He justifies his disciples for plucking corn on the sabbath. (23-28)* *23* And it came to pass, that he went through the corn fields on the sabbath day; and his disciples began, as they went, to pluck the ears of corn. *24* And the Pharisees said unto him, Behold, why do they on the sabbath day that which is not lawful? *25* And he said unto them, Have ye never read what David did, when he had need, and was an hungred, he, and they that were with him? *26* How he went into the house of God in the days of Abiathar the high priest, and did eat the shewbread, which is not lawful to eat but for the priests, and gave also to them which were with him? *27* And he said unto them, The sabbath was made for man, and not man for the sabbath: *28* Therefore the Son of man is Lord also of the sabbath.

### విశ్రాంతి దినాచరణ గూర్చిన ప్రశ్న

*(మత్తయి 12:1-8, లూకా 6:1-5)*

23 ఆయన విశ్రాంతి దినమున పంటచేలలో బడి వెళ్ళుచుండగా మార్గములో శిష్యులు పంట వెన్నులు త్రుంచుచుండిరి. 24 అందుకు పరిసయ్యులు యేసుతో– విశ్రాంతి దినమున చేయకూడనిది నీ శిష్యులేల చేయుచున్నారని యడుగగా, 25 యేసు వారితో– “తానును తనతో నున్నవారును ఆకలిగొనినందున దావీదునకు అవసరము వచ్చినప్పుడు అతడు చేసినది మీరెరుగరా? 26 అబ్యాతారు ప్రధాన యాజకుడైయుండగా దైవ మందిరములోనికి వెళ్ళి యాజకులే గాని ఇతరులు తినకూడని సముఖపు రొట్టెలు తాను తిని తనతో ఉన్నవారికిచ్చెను గదా?” అని చెప్పెను. । మరియు 27 “విశ్రాంతి దినము మనుష్యుల కొరకే నియమించబడెను గాని మనుష్యులు విశ్రాంతి దినము కొరకు నియమింప బడలేదు. 28 అందువలన మనుష్య కుమారుడు విశ్రాంతి దినమునకు ప్రభువైయున్నాడు” అని వారితో చెప్పెను.







*The sabbath is a sacred and Divine institution; a privilege and benefit, not a task and drudgery. God never designed it to be a burden to us, therefore we must not make it so to ourselves. The sabbath was instituted for the good of mankind, as living in society, having many wants and troubles, preparing for a state of happiness or misery. Man was not made for the sabbath, as if his keeping it could be of service to God, nor was he commanded to keep it outward observances to his real hurt. Every observance respecting it, is to be interpreted by the rule of mercy.*

## MARK 3

*The withered hand healed. (1-5) 1* And he entered again into the synagogue; and there was a man there which had a withered hand. *2* And they watched him, whether he would heal him on the sabbath day; that they might accuse him. *3* And he saith unto the man which had the withered hand, Stand forth. *4* And he saith unto them, Is it lawful to do good on the sabbath days, or to do evil? to save life, or to kill? But they held their peace. *5* And when he had looked round about on them with anger, being grieved for the hardness of their hearts, he saith unto the man, Stretch forth thine hand. And he stretched it out: and his hand was restored whole as the other.

## 3వ అధ్యాయము

### ఊచచెయ్యిగల వానిని స్వస్థపరచుట.

ఆయన సమాజమందిరమునకు మరల వెళ్ళినప్పుడు అక్కడ ఊచచెయ్యిగల వాడు ఒకడుండెను 2 అక్కడనున్నవారు ఆయన మీద నేరము మోపదలచి విశ్రాంతి దినము వాడిని ఆయన స్వస్థపరచునేమో యని ఆయనను కనిపెట్టుచుండిరి. 3 ఆయన “నీవు లేచి మధ్యను నిలువు” మని ఊచచేయి గల వానితో చెప్పి, అక్కడనున్న వారిని చూచి– 4 “విశ్రాంతి దినమున మేలు చేయుట ధర్మమా, కీడుచేయుట ధర్మమా? ప్రాణ రక్షణ ధర్మమా, ప్రాణ హత్య ధర్మమా?” అని అడిగెను. అందుకు వారు ఊరకుండిరి. 5 ఆయన వారి హృదయ కాఠిన్యమునకు దుఃఖపడి, కోపముతో వారిని కలయజూచి “నీ చెయ్యి చాపుము” అని ఆ మనుష్యునితో చెప్పెను. అతడు తన చెయ్యి చాపగా అది బాగుపడెను. 6 పరిసయ్యులు వెలుపలికి పోయి, వెంటనే హేరోదీయులతో కలుసుకొని ఆయననేలాగు సంహరింతుమాయని ఆయనకు విరోధముగా ఆలోచన చేసిరి.

*This man's case was piteous; he had a withered hand, which disabled him from working for his living; and those that are so, are the most proper objects of charity. Let those be helped that cannot help themselves. But stubborn infidels, when they can say nothing against the truth, yet will not yield. We hear what is said amiss, and see what is done amiss; but Christ looks at the root of bitterness in the heart, the blindness and hardness of that, and is grieved. Let hard-hearted sinners tremble to think of the anger with which he will look upon them shortly, when the day of his wrath comes. The great healing day now is the sabbath, and the healing place the house of prayer; but the healing power is of Christ. The gospel command is like that recorded here: though our hands are withered, yet, if we will not stretch them out, it is our own fault that we are not healed. But if we are healed, Christ, his power and grace, must have all the glory.*

*The people resort to Christ. (6-12) 6* And the Pharisees went forth, and
straightway took counsel with the Herodians against him, how they
might destroy him. *7* But Jesus withdrew himself with his disciples
to the sea: and a great multitude from Galilee followed him, and from
Judaea, *8* And from Jerusalem, and from Idumaea, and from beyond
Jordan; and they about Tyre and Sidon, a great multitude, when they
had heard what great things he did, came unto him. *9* And he spake
to his disciples, that a small ship should wait on him because of the
multitude, lest they should throng him. *10* For he had healed many;
insomuch that they pressed upon him for to touch him, as many as
had plagues. *11* And unclean spirits, when they saw him, fell down
before him, and cried, saying, Thou art the Son of God. *12* And he
straitly charged them that they should not make him known.

## ప్రజలు యేసును అనుసరించుట - ఆయన అనేకులను స్వస్థపరచుట.

7 యేసు తన శిష్యులతో కలసి సముద్రమునొద్దకు వెళ్ళగా గలిలయ నుండి వచ్చిన
గొప్ప జనసమూహము ఆయనను వెంబడించెను. 8 ఆయన ఎన్నో గొప్ప కార్యములను
చేయుచున్నాడని విని జనులు యూదయ నుండియు, యెరూషలేము నుండియు,
ఇదూమయనుండియు, యోర్దాను అవతలి నుండియు తూరు సీదోను అను పట్టణ
ప్రాంతములనుండియు ఆయన యొద్దకు గుంపులు, గుంపులుగా వచ్చిరి. 9 జనులు
గుంపులుగానుండి అక్కడ ప్రదేశమంతయు ఇరుకుగా నున్నందున, ఆయన తనకొక దోనె
సిద్ధపరచవలసినదిగా తన శిష్యులకు చెప్పెను. 10 ఆయన అనేకులను స్వస్థపరచెను గనుక
రోగపీడితులైన వారందరు ఆయనను ముట్టుకొనవలెనని ఆయన మీద పడుచుండిరి. 11
అపవిత్రాత్మలు పట్టినవారు ఆయనను చూడగానే ఆయన యెదుట సాగిలపడి- నీవు దేవుని
కుమారుడవని చెప్పుచూ కేకలు వేసిరి. 12 తన్ను ప్రసిద్ధి చేయవద్దని ఆయన అందరికిని
ఖండితముగా ఆజ్ఞాపించెను.

*All our sicknesses and calamities spring from the anger of God against our sins. Their removal, or the making them blessings to us, was purchased to us by the blood of Christ. But the plagues and diseases of our souls, of our hearts, are chiefly to be dreaded; and He can heal them also by a word.*

*The apostles called. (13-21) 13* And he goeth up into a mountain,
and calleth unto him whom he would: and they came unto him. *14* And
he ordained twelve, that they should be with him, and that he might
send them forth to preach, *15* And to have power to heal sicknesses,
and to cast out devils: *16* And Simon he surnamed Peter; *17* And James
the son of Zebedee, and John the brother of James; and he surnamed
them Boanerges, which is, The sons of thunder: *18* And Andrew, and
Philip, and Bartholomew, and Matthew, and Thomas, and James the
son of Alphaeus, and Thaddaeus, and Simon the Canaanite, *19* And
Judas Iscariot, which also betrayed him: and they went into n house.
*20* And the multitude cometh together again, so that they could not
so much as eat bread. *21* And when his friends ard of it, they went
out to lay hold on him: for they said, He is beside himself.







## పన్నెండుమంది అపొస్తలులను ఏర్పరచుకొనుట

*(మత్తయి 10:1-4, లూకా 6:12-16)*

13 ఆయన కొండయెక్కి తన కిష్టమైన వారిని కొందరిని పిలువగా వారాయన
వద్దకు వచ్చిరి.14 వారు తనతో ఉండునట్లును, దయ్యములను వెళ్ళగొట్టు అధికారము
గలవారై సువార్త ప్రకటించుటకును వారిని పంపవలెనని 15 ఆయన పన్నెండుమందిని
నియమించెను. 16 వారెవరనగా ఆయన పేతురను పేరు పెట్టిన సీమోను, 17 జెబెదయి
కుమారుడగు యాకోబు, అతని సహోదరుడగు యోహాను, వీరిద్దరికి ఆయన బొయనేర్గెసు
(ఉరుముకు పుత్రులు) అని పేరు పెట్టెను. 18 అంద్రెయ, ఫిలిప్పు, బర్తొలొమయి, మత్తయి,
తోమా, అల్ఫయి కుమారుడగు యాకోబు, తద్దయి, కనానీయుడైన సీమోను 19 ఆయనను
అప్పగించిన ఇస్కరియోతు యూదా అను వారు. 20 ఆయన ఇంటిలోనికి వచ్చినప్పుడు
జనులు మరలా గుంపులుగా వచ్చియున్నందున వారికి భోజనము చేయుటకు కూడా
వీలులేకపోయెను. 21 ప్రజలలో కొందరు ఆయనకు మతి చలించినదని చెప్పగా దానిని
విని ఆయన యింటివారు ఆయనను తీసికొని పోవుటకు వచ్చిరి.

*Christ calls whom he will; for his grace is his own. He had called the apostles to separate themselves from the crowd, and they came unto him. He now gave them power to heal sicknesses, and to cast out devils. May the Lord send forth more and more of those who have been with him, and have learned of him to preach his gospel, to be instruments in his blessed work. Those whose hearts are enlarged in the work of God, can easily bear with what is inconvenient to themselves, and will rather lose a meal than an opportunity of doing good. Those who go on with zeal in the work of God, must expect hinderances, both from the hatred of enemies, and mistaken affections of friends, and need to guard against both.*

*The blasphemy of the scribes. (22-30) 22* And the scribes which
came down from Jerusalem said, He hath Beelzebub, and by the prince
of the devils casteth he out devils. *23* And he called them unto him,
and said unto them in parables, How can Satan cast out Satan? *24* And
if a kingdom be divided against itself, that kingdom cannot stand.
*25* And if a house be divided against itself, that house cannot stand.
*26* And if Satan rise up against himself, and be divided, he cannot
stand, but hath an end. *27* No man can enter into a strong man's
house, and spoil his goods, except he will first bind the strong man;
and then he will spoil his house. *28* Verily I say unto you, All sins
shall be forgiven unto the sons of men, and blasphemies wherewith
soever they shall blaspheme: *29* But he that shall blaspheme against
the Holy Ghost hath never forgiveness, but is in danger of eternal
damnation: *30* Because they said, He hath an unclean spirit.

## సాతాను సహాయముతో యేసు దయ్యములను వెళ్ళగొట్టుచున్నాడనువాదమునకు యేసు యిచ్చిన ప్రత్యుత్తరము

*(మత్తయి 12:22-32, లూకా 11:14-23; 12-10)*

22 యెరూషలేమునుండి వచ్చిన శాస్త్రులు, ఆయనకు బయల్జెబూలు దయ్యము
పట్టినది గనుక దయ్యాల రాజు అధికారముతో ఆయన దయ్యములను వెళ్ళగొట్టుచున్నాడు

అని చెప్పగా 23 అప్పుడు ఆయన వారిని తన యొద్దకు పిలిచి ఉపమానరీతిగా వారితో
ఇట్లనెను– "సాతాను సాతానునేలాగు వెళ్ళగొట్టును? 24 ఒక రాజ్యము తనకు తానే
విరోధముగా వేరుపడిన యెడల ఆ రాజ్యము నిలువనేరదు. 25 ఒక యిల్లు తనకు తానే
విరోధముగా వేరుపడిన యెడల ఆ యిల్లు నిలువనేరదు. 26 సాతాను తనకు తానే
విరోధముగా లేచి వేరుపడిన యెడల వాడు నిలువలేక కడతేరును. 27 ఒకడు బలవంతుడైన
వాని యింటిలో కన్నము వేయదలచిన యెడల ముందు ఆ బలవంతుని బంధించవలెను
అప్పుడే అతని యింటిని దోచుకొనగలడు. 28 సమస్త పాపములును మనుష్యులు చేయు
దూషణలును క్షమించబడును గాని 29 పరిశుద్ధాత్మ విషయము దూషణ చేయు వాడెన్నటికిని
క్షమింపబడక శాశ్వతమైన నిత్య పాపము చేసినవాడుగా పరిగణింపబడును" అని చెప్పెను.
30 శాస్త్రులు ఆయన దయ్యముపట్టిన కారణముగా ఆయన వారితో ఇట్లు చెప్పవలసివచ్చెను.

*It was plain that the doctrine of Christ had a direct tendency to break the devil's power; and it was as plain, that casting of him out of the bodies of people, confirmed that doctrine; therefore Satan could not support such a design. Christ gave an awful warning against speaking such dangerous words. It is true the gospel promises, because Christ has purchased, forgiveness for the greatest sins and sinners; but by this sin, they would oppose the gifts of the Holy Ghost after Christ's ascension. Such is the enmity of the heart, that unconverted men pretend believers are doing Satan's work, when sinners are brought to repentance and newness of life.*

*Christ's relatives. (31-35) 31* There came then his brethren and
his mother, and, standing without, sent unto him, calling him. *32* And
the multitude sat about him, and they said unto him, Behold, thy
mother and thy brethren without seek for thee. *33* And he answered
them, saying, Who is my mother, or my brethren? *34* And he looked
round about on them which sat about him, and said, Behold my mother
and my brethren! *35* For whosoever shall do the will of God, the same
is my brother, and my sister, and mother.

### నిజమైన సహోదరులు

*(మత్తయి 12:46–50; లూకా 8:19–21)*

31 యేసు తల్లియు సహోదరులును వచ్చి బయట నిలిచి ఆయనను పిలువ నంపిరి,
జనులు గుంపులు గుంపులుగా చుట్టూ వున్నందున ఒకడు వచ్చి– 32 యేసు తల్లియు
సోదరులును వచ్చి వెలుపల ఆయన కొరకు వేచియున్నారని చెప్పగా, ఆయన– 33 "నా
తల్లి నా సహోదరులు ఎవరు ?" అని 34 తన చుట్టూ వున్న వారిని కలయ జూచి "వీరే నా
తల్లి నా సహోదరులు, 35 దైవ చిత్తము చొప్పున జరిగించువారే నా సహోదరుడును,
సహోదరియు నా తల్లియు" అని చెప్పెను.

*It is a great comfort to all true Christians, that they are dearer to Christ than mother, brother, or sister as such, merely as relations in the flesh would have been, even had they been holy. Blessed be God, this great and gracious privilege is ours even now; for though Christ's bodily presence cannot be enjoyed by us, his spiritual presence is not denied us.*



Mark

10



## MARK 4

*The parable of the sower. (1-20) 1* And he began again to teach by
the sea side: and there was gathered unto him a great multitude, so
that he entered into a ship, and sat in the sea; and the whole
multitude was by the sea on the land. *2* And he taught them many
things by parables, and said unto them in his doctrine, *3* Hearken;
Behold, there went out a sower to sow: *4* And it came to pass, as he
sowed, some fell by the way side, and the fowls of the air came and
devoured it up. *5* And some fell on stony ground, where it had not
much earth; and immediately it sprang up, because it had no depth of
earth: *6* But when the sun was up, it was scorched; and because it
had no root, it withered away. *7* And some fell among thorns, and the
thorns grew up, and choked it, and it yielded no fruit. *8* And other fell
on good ground, and did yield fruit that sprang up and increased; and
brought forth, some thirty, and some sixty, and some an hundred.
*9* And he said unto them, He that hath ears to hear, let him hear.
*10* And when he was alone, they that were about him with the twelve
asked of him the parable. *11* And he said unto them, Unto you it is
given to know the mystery of the kingdom of God: but unto them that
are without, all these things are done in parables: *12* That seeing
they may see, and not perceive; and hearing they may hear, and not
understand; lest at any time they should be converted, and their
sins should be forgiven them. *13* And he said unto them, Know ye not
this parable? and how then will ye know all parables? *14* The sower
soweth the word. *15* And these are they by the way side, where the
word is sown; but when they have heard, Satan cometh immediately,
and taketh away the word that was sown in their hearts. *16* And these
are they likewise which are sown on stony ground; who, when they
have heard the word, immediately receive it with gladness; *17* And
have no root in themselves, and so endure but for a time: afterward,
when affliction or persecution ariseth for the word's sake, immediately
they are offended. *8* And these are they which are sown among thorns;
such as hear the word, *19* And the cares of this world, and the
deceitfulness of riches, and the lusts of other things entering in,
choke the word, and it becometh unfruitful. *20* And these are they
which are sown on good ground; such as hear the word, and receive it,
and bring forth fruit, some thirtyfold, some sixty, and some an hundred.

## 4వ అధ్యాయము

### రైతును గూర్చిన ఉపమానము

*(మత్తయి 13:1–9; లూకా 8:4–8)*

